## 20 సంవత్సరాలు, ఆ తరువాత

అనేక వైవిధ్యాల వ్యక్తులు మరియు జ్ఞాపకాలతో ఉత్సాహకరంగా అక్టోబర్ 24వ తేదీన కుచ్చుకుల్ల రామచంద్రారెడ్డి ఐ సెంటర్ తన 20వ వార్షికోత్సవాన్ని జరుపుకున్నది. పచ్చని, ఎత్తైన కొండలు నేపథ్యంగా, 1998లో అంధత్వ ప్రాబల్యం అత్యధికంగా ఉండి, ఆ సమయంలో చాలా వెనుకబడిన జిల్లాలలో ఒకటిగా పరిగణించబడుతున్న మహబూబ్‌నగర్ జిల్లాలో కేంద్ర స్థాపన జరిగింది. ఇప్పటివరకూ ఈ ద్వితీయశ్రేణి కేంద్రం 11,36,184 వ్యక్తుల జీవితాలను స్పృశించింది. అంకితులైన బృంద సభ్యులు, చికిత్సపొందిన రోగులు, దాత మూడు తరాల కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, సమాజంలోని పెద్దలు, ప్రముఖ ఉన్నతాధికారులు – వీరందరూ అక్కడ సమావేశమయ్యారు. అందులో ప్రతి ఒక్కరూ కేంద్రంతో సంబంధం కలిగి ఉండటం పట్ల సంతోషంగా ఉన్నారు. ఈ మైలురాయిని కలిసి జరుపుకోవడం పట్ల మరింత సంతోషపడుతున్నారు. వారు పంచుకున్న కొన్ని అనుభవాలు

"కేంద్రంలో సిబ్బంది అంకితభావంతో నిజంగా సమాజానికి సేవ చేస్తున్నారు. ముందు భయపడినా, నా శస్త్రచికిత్స తరువాత నాకు శస్త్రచికిత్స జరిగిందనే తెలియలేదు. అంతా ఎంతో సాఫీగా జరిగింది. అన్నిటికన్నా గొప్ప విషయమేమిటంటే, నేను సిబ్బందిలో ఒకరికి బహుమానం ఇవ్వబోతే అది తన విధి అంటూ తిరస్కరించాడు."

– శ్రీ శివరాజ్, 93 ఏళ్ల రోగి

"మేము ఈ స్థలాన్ని ఎల్విపిఇఐకి దానం చేసినప్పుడు ఇక్కడ ఏమీ లేదు. విద్యుత్తు లేదా నీటి సరఫరా లేదా సరైన రోడ్డు మార్గం లేకుండా పూర్తిగా బంజరుగా ఉండేది. ఈ కేంద్రం అభివృద్ధి చెందిన పద్ధతి, సమాజంపై దాని ప్రభావం చూస్తుంటే నిజంగా అద్భుతంగా ఉన్నది."

– శ్రీ కె దామోదర్ రెడ్డి, శాసన పరిషత్తు సభ్యులు (శ్రీ కె దామోదర్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు కేంద్రానికి మద్దతునిచ్చారు. కేంద్రానికి ఆయన తండ్రి పేరు పెట్టబడింది.)

"నేను ఒక సరికొత్త కేంద్ర ప్రారంభోత్సవానికి వచ్చినట్లు అనిపిస్తున్నది. 20 ఏళ్ల కేంద్రంలాగా కనిపించడం లేదు. శుభ్రత కానీ లేదా దానిని నిర్వహిస్తున్న విధానం కానీ, ప్రతిదీ అత్యద్భుతంగా ఉన్నది. కేంద్రం అమలుచేస్తున్న పాఠశాల కంటిపరీక్షా కార్యక్రమాలు శ్లాఘనీయమైనవి, అవి చాలా ఎక్కువ ప్రభావం చూపుతున్నాయి."

టి. హరీష్ రావు, ఇరిగేషన్, మార్కెటింగ్ & లెజిస్లేటివ్ ఎఫైర్స్ శాఖల మంత్రి, తెలంగాణా ప్రభుత్వం






నా భార్య చికిత్స కోసం నేను ఎల్విపిఇఐకి వచ్చాను. నేను విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు నా మొబైల్ ఫోన్ జారి పడిపోయిందని నేను చూసుకోలేదు. ఆ తరువాత అది నాకు దొరకలేదు. నేను వెంటనే ఈ విషయాన్ని ఆసుపత్రి సెక్యూరిటీకి తెలియజేశాను. నా మొబైల్ ఫోన్ దొరుకుతుందనే ఆశలన్నీ వదులుకున్నాను. కానీ, సిసిటీవీ కెమెరాల సహాయంతో సిబ్బంది చివరికి నా మొబైల్‌ను కనిపెట్టారు. సంఘటనను నిర్వహించిన తీరుకు నేను ఎంతో సంతోషిస్తున్నాను. ముఖ్యంగా సెక్యూరిటీ బృందంలోని డి కృష్ణ గోపాల్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

– ఎం శ్రీనివాస్